క్లుప్తంగా

మంచి పాలకులను ఎన్నుకోండి



జగన్ కోసం సిద్ధం కార్యక్రమంలో వైస్‌చైర్మన్, పార్టీ శ్రేణులు

నగరి: ప్రతి ఒక్కరూ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరత్నం అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో జగన్ కోసం సిద్ధం కార్యక్రమాన్ని స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరింది ? అలాంటి పాలన మళ్లీ కావాలనుకుంటున్నారా అనే అంశాలపై నివాసితులను ఆరా తీశారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని వివరించారు.

ఐటీఐలో దరఖాస్తుల ఆహ్వానం

విజయపురం: మండలంలోని మాధవరం ప్రభుత్వ ఐటీఐ (పన్నూరు సబ్‌స్టేషన్ దగ్గర)లో 2024–25 సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ లలిత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోలని కోరారు. ఈ నెల 9వ తేదీ నుంచి దరఖాస్తులు అందిస్తున్నట్లు తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 10వ తేదీ సాయంత్రం 5గంటలోపు కళాశాలలో అందించి, అదే రోజు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 86339790174, 6303156450, 9494434236, 9177035120 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ మాజీ సర్పంచ్



టీడీపీ మాజీ సర్పంచ్ మోసెస్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వేల్కూరు బాబురెడ్డి

గంగాధర నెల్లూరు: మండలంలోని అంబోదరపల్లి టీడీపీ మాజీ సర్పంచ్ మోసెస్ తన అనుచరులతో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పూర్ణచంద్రా రెడ్డి, మండల రైతు భరోసా అధ్యక్షుడు బలరాం బాబురెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ మాజీ సర్పంచ్ మోసెస్‌ను సింగిల్‌విండో అధ్యక్షుడు వేల్కూరు బాబురెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి చూసి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఏకాంబరం, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, వరదరాజులు రెడ్డి, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామా చేసిన వలంటీర్లు

పాలసముద్రం: మండలంలోని ఐదుగురు వలంటీర్లు టీడీపీ వేధింపులు తాళలేక గురువారం రాజీనామా చేశారు. గురువారం వారు తమ పరిధిలోని స్థానిక పంచాయతీ కార్యదర్శులకు రాజీనామా లేఖలను అందించారు. వెంగళరాజుకుప్పం సచివాలయ పరిధిలోని వలంటీర్ పాండియన్, బాలకృష్ణాపురం సచివాలయ పరిధిలోని కీర్తి, నరసింహపురం సచివాలయ పరిధిలోని కల్పన, సుధాకర్, కిరణ్ రాజీనామామ చేశారు. వారు మాట్లాడుతూ నాలుగేళ్లుగా ప్రభుత్వ పథకాలతో పాటు తమ పరిధిలోని ప్రజలకు సేవలందిస్తున్నామని తెలిపారు. ఇది ఓర్వలేని టీడీపీ నాయకులు తమను వేధిస్తున్నారని, అందుకే తాము రాజీనామా చేశామన్నారు.


ఎపిక్ కార్డు లేకున్నా ఓటు వేయవచ్చు

నగరి: ఎపిక్ కార్డు (ఓటరు గుర్తింపుకార్డు) లభ్యం కాని సమయంలో ఓటును వినియోగించుకోవడం మరింత సులభతరం చేయు నిమిత్తమై ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు పత్రాలలో ఒకదానిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఎన్నికల అధికారి ఆర్డీఓ వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎపిక్ కార్డు లభ్యం కాని సమయంలో ప్రత్యామ్నాయంగా ఆధార్ కార్డు, ఉపాధిహామీ జాబ్‌కార్డు, బ్యాంక్, పోస్టాఫీస్ జారీ చేసిన ఫొటోగ్రాఫ్‌తో ఉన్న పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ అయిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డ్, ఏఎఆర్ కింద ఆర్జీఐచే జారీ చేయబడిన స్మార్ట్ కార్డ్, భారతీయ పాస్‌పోర్ట్, ఫొటోగ్రాఫ్ ఉన్న పింఛను డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పీఎస్‌యూలు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు జారీ చేసిన ఫొటోగ్రాఫ్ ఉన్న సర్వీసు ఐడెంటిటీ కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికార గుర్తింపు కార్డులు, భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ అందించిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు వినియోగించి ఓటు వేయవచ్చన్నారు.

నగరి.. అభివృద్ధి సిరి

- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వెలవెల.. నేడు కళకళ
- నాడు కాగితాలకే పరిమితం
- నేడు కళ్లెదుటే సాక్షాత్కరిస్తున్న సంక్షేమం
- తాగునీటి సమస్య పరిష్కారం
- నగరికే శోభ తెచ్చిన మంత్రి రోజా

నగరి పురపాలకసంఘం అభివృద్ధి వైపు శరవేగంగా ప్రయాణించింది. పురప్రజలు ఇప్పటి వరకు చూడని అభివృద్ధి ప్రస్తుత ప్రభుత్వంలో నిజమైంది. ఇతర ప్రాంతాల నుంచి నగరి పట్టణానికి విచ్చేసేవారు సైతం ఆశ్చర్యపోయేలా పార్కు, డయాలసిస్ సెంటర్, ఆర్డీఓ, ఆర్టీఓ కార్యాలయాలు, బర్నింగ్ షెడ్డు, స్టెమీ యూనిట్ లాంటివి ఏర్పాటు చేయడంతో మున్సిపాలిటీ స్థాయి పెరిగింది. సీఎం జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో మంత్రి రోజా ప్రత్యేక చొరవతో అభివృద్ధి సాధ్యమైంది.



నగరి : మున్సిపల్ పరిధిలోని వారికి నాగరాజకుప్పంలో నిర్మిస్తున్న పక్కా ఇళ్లు

నగరి: నగరి మున్సిపాలిటీ 2005 మే నెల 30వ తేదీన ఆవిర్భవించింది. గత ప్రభుత్వాలు అభివృద్ధి అంశాన్ని పట్టించుకోక, అధికకాలం ఇన్‌చార్జ్‌లుగా కొనసాగడంతో అభివృద్ధి అంతంత మాత్రంగానే కొనసాగింది. మున్సిపాలిటీకి ఉండాల్సిన హంగులు ఒక్కటి కూడా ఉండేది కాదు. అభివృద్ధి మాట దేవుడెరుగు నీటి కరువు తాండవించేది. నిత్యం తాగునీటి కోసం ఖాళీ బిందెలు ఎత్తుకుని మహిళలు రోడ్డుపైకి వచ్చేసేవారు. 26 అద్దె ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాల్సి వచ్చేది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధి పరుగులు తీసింది. తాగునీటి సరఫరాకు ప్రణాళికలు పక్కాగా రుచించడంతో కరువు అన్న మాటే లేకుండా పోయింది. నేడు నీటి సరఫరాకు ఒక్క అద్దె ట్యాంకరు కూడా లేదు. ఈ వేసవిలో మరోమూడు నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి.

అందులో కొన్ని..

- రూ.1.96 కోట్ల నిధులతో పుదుపేట, సత్రవాడలో రెండు అర్బన్ హెల్త్ సెంటర్లు. అందులో రూ.200 నుంచి రూ.1000 వరకు అయ్యే పరీక్షలు ఉచితంగా అందిస్తున్నారు.
- 19 ఏళ్ల కలను నిజం చేస్తూ రూ.కోటి నిధులతో ఆకట్టుకునేలా పార్కు.
- నిర్మించిన కాలువలు 4.84 కిలోమీటర్లు
- నిర్మించిన రోడ్లు 11.05 కిలోమీటర్లు
- నిర్మించిన తాగునీటి పైపులైన్లు 5.2 కిలోమీటర్లు
- రూ.1.50 కోట్ల నిధులతో ఆధునిక శ్మశానవాటిక
- రూ.80 లక్షల నిధులతో మున్సిపల్ పరిధిలోని కీళపట్టు చంద్రమౌళీశ్వర ఆలయం సమీపం, టీఆర్ కండ్రిగ దేశమ్మ ఆలయంలోను సమావేశ మందిరాలు (మినీ కల్యాణ మండపాలు)
- మున్సిపల్ పరిధిలోని టీఆర్ కండ్రిగలోని దేశమ్మ ఆలయం రూ.3.60 కోట్ల నిధులతో పునర్నించడం
- మరమ్మతులకు లోనైన ఈటీపీని సిద్ధం చేసి గతంలో ఉన్న విద్యుత్ బకాయిలు రూ.2.75 కోట్లు చెల్లించడం

మున్సిపాలిటీ సమాచారం		
వార్డులు	:	29
సచివాలయాలు	:	17
మున్సిపాలిటీ విస్తీర్ణం	:	25.6 కిలోమీటర్లు
జనాభా	:	62275
మున్సిపాలిటీ ఓటర్లు	:	46302

- ఏరియా ఆస్పత్రిని రూ.5.40 కోట్లతో నవీకరించి రెండు ఆక్సిజన్ ప్లాంట్లు, డయాలసిస్ వార్డు గుండె సంబంధిత వ్యాధికి వెంటనే చికిత్స అందించే స్టెమీ యూనిట్, క్యాంటీన్, పేషెంట్ వెయిటింగ్‌రూమ్, ఆర్వోవాటర్ సౌకర్యాలు కల్పించడం జరిగింది.
- 464 మందికి ఆరోగ్యశ్రీ పథకంలో రూ.34 లక్షల మేర వైద్యసేవలు అందుకున్నారు.
- పట్టణ ప్రమాణాలు పెరగడంతో మున్సిపల్ పరిధిలోనే ఆర్డీఓ, ఆర్టీఓ, డీఎస్పీ కార్యాలయాలు వచ్చాయి.
- నాడు–నేడు పథకంలో పాఠశాలలను నవీకరించారు. ఇంటి స్థలాలు, ఇల్లు లేనివారికి ఇల్లు నిర్మించి ఇచ్చారు.
- నగరికి చిహ్నమైన టవర్‌క్లాక్ మంత్రి రోజా తన సొంత నిధులతో నవీకరించగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



నగరిలో నిర్మించిన పార్కు





ఏరియా ఆస్పత్రిలోని డయాలసిస్ వార్డు, వినియోగంలోకి వచ్చిన రంగునీటి శుద్ధీకరణ ప్లాంటు





నగరిలో నూతనంగా నిర్మించిన దేశమ్మ ఆలయం, ఆధునీకరించిన శ్మశాన వాటిక





ప్రస్తుత నిర్వహణలో వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీరు, టీడీపీ ప్రభుత్వంలో నీటి కోసం రోడ్డుపై నిరసన చేస్తున్న మహిళలు(ఫైల్)

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్ర అభివృద్ధి

నింద్ర: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని ఆదరించాలని రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్ అన్నారు. గురువారం నింద్ర బీసీ కాలనీలో మేము సిద్ధం–మా బూత్ సిద్ధం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు సీఎం జగనన్న అని అన్నారు. తిరిగి ఆ పథకాలు అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా జగనన్నను, నగరి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రోజమ్మను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శుభ, జిల్లా కార్యదర్శి మేరి, మండల సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, సుబ్రమణ్యం యాదవ్, ధర్మారెడ్డి, శివలింగా రెడ్డి, శివలింగా ఆచారి, నాయకులు చార్లీ, రాము, సంపత్, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

కృపాలక్ష్మిని ఆదరించండి



వెంగళరాజుకుప్పం దళితవాడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న లిల్లీ, పుష్ప, మహిళలు

పాలసముద్రం: గంగాధరనెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని వెంగళరాజుకుప్పం సర్పంచ్ లిల్లీ, వైఎస్ ఎంపీపీ–2 పుష్ప తెలిపారు. గురువారం వెంగళరాజుకుప్పం పంచాయతీలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని అడిగారు. సర్పంచ్ లిల్లీ మాట్లాడుతూ ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాలని కోరారు. మహిళలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రకాష్, ఆనందన్, కుట్టి, మీనా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అమలు జగనన్నకే సాధ్యం

పుత్తూరు: సంక్షేమ పథకాలు అమలు ఒక్క జగనన్నకే సాధ్యమని మంత్రి ఆర్కే రోజా వదిన లక్ష్మి అన్నారు. గురువారం మున్సిపాలిటీ 16వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వనిత, జయలక్ష్మి, హేమలత, షకీలా తదితరులు పాల్గొన్నారు.

వడమాలపేటలో..

వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి మండల కేంద్రంలోని దాసరి వీధి, రామసముద్రం, ఎస్టీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్రజల బాగు కోసం అహర్నిశలు శ్రమించిన సీఎం జగనన్నకు, మంత్రి రోజమ్మకు మద్దతు పలకాలని ఓటర్లను అభ్యర్థించారు. మంత్రి రోజమ్మను నగరి ఎమ్మెల్యే అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



మంత్రి రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన యువత

పుత్తూరు: అందరికీ మంచి చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటే తాము నడుస్తామని పుత్తూరు పట్టణానికి చెందిన యువత ప్రకటించింది. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు చందు ఆధ్వర్యంలో ఎన్జీఓ కాలనీకి చెందిన టీడీపీ యువత నాయకులు పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పాండియన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సురేష్, హేమంత్, చేతన్‌సాయి, వెంకటేష్, మురుగన్, హరి, శివ, హరిప్రసాద్, ఏకాంబరం, ముంతాజ్, రజియా, సబీరా, జ్యోతి, బచ్చమ్మ, సావిత్రి, షర్మిల, రజిని తదితరులు ఉన్నారు.

వడమాలపేటలో..

వడమాలపేట మండలంలోని బంగారెడ్డి కండ్రిగ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మంత్రి ఆర్కే రోజా సోదరుడు వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన నాదముని మాట్లాడుతూ రోజమ్మ గెలుపునకు తామంతా కృషి చేస్తామని ప్రకటించారు. పార్టీలో చేరిన వారిలో ఇంద్రశేఖర్, చంద్రబాబు, వెంకటాద్రి, జయరామ్ మండడి, సుబ్బయ్య, రాజయ్య, మునికృష్ణయ్య, ఆనందమండడి, పుల్లయ్య, సింహాద్రి, హేమాద్రి, కిషోర్, దినకర్‌రెడ్డి, చెంగల్రాయరెడ్డి, లంబోదరరెడ్డి, మోహన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, విమలమ్మ, శివరాజ్, చెంచమ్మ, చెంచయ్య, కన్నెమ్మ తదితరులు ఉన్నారు.

తెరణిలో..

నగరి: రూరల్ మండలం తెరణి పంచాయతీలోని టీడీపీ యువత వైఎస్సార్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంది. గురువారం తెరణి పంచాయతీ ఎంపీటీసీ ఏసు, సర్పంచ్ డింపుల్, వైస్ సర్పంచ్ పయణి, కన్వీనర్ మోహన్‌రత్నం, శిలంబు, ప్రకాష్ ఆధ్వర్యంలో టీడీపీ యువనాయకులు మురళి, పరుశురాం, పుష్పరాజ్, మేనక, కవిత, చిత్రయ్య, ఏకాంబరం, మురుగన్, గోవిందరాజులు, గుణ, ప్రేమ్, మోహన్, బ్రహ్మానందరెడ్డి, బాలాజీ, కుమార్, వేలు, జీవ, సంతోష్, హరి, నవీన్, రమణి, సంతోష్, రమేష్, శరవణ తదితర 30 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంత్రి ఆర్కే రోజా పార్టీలో చేరిన వారిని పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పరిపాలన, నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై మంత్రి రోజమ్మ చూపుతున్న శ్రద్ధ నచ్చి, టీడీపీ బూటకపు మేనిఫెస్టోను నమ్మలేక టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్ సీపీలో చేరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





నగరి: వైఎస్సార్‌సీపీలో చేరిన తెరణి నేతలతో మంత్రి ఆర్కే రోజా, రామ్‌ప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన బంగారెడ్డి కండ్రిగ వాసులు

మరోసారి కళత్తూరు కుటుంబాన్ని ఆదరించండి

- ఇన్నేళ్లు ఆదరించిన ప్రతి కుటుంబానికీ మేము రుణపడి ఉంటాం
- మరోమారు ఎమ్మెల్యేగా ఆదరించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి



డిప్యూటీ సీఎం నారాయణస్వామిని, కృపాలక్ష్మిని గజమాలతో సన్మానిస్తున్న ఎంపీపీ లత, బాలాజీ

కార్వేటినగరం: నీతి, నిజాయితీకి నా తండ్రి నారాయణస్వామి మారుపేరని జీడీనెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీపీ లత, సర్పంచ్ ధనుంజయవర్మ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె ప్రసంగించారు. నియోజవర్గ ప్రజలు తమ కుటుంబాన్ని ఇన్నేళ్లుగా ఆదరిస్తున్నారని, వారికి మా కుటుంబం అంతా జీవితాంతం రుణపడి ఉంటుందన్నారు. తన తండ్రి బాటలోనే తాను కూడా ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

రాయలచెరువు కుటుంబానికి రుణపడి ఉంటాం

తరతరాలుగా కళత్తూరు కుటుంబానికి సేవలు అందిస్తున్న రాయలచెరువు కుటుంబానికి కళత్తూరు కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుందని కృపాలక్ష్మి అన్నారు. తన గెలుపు కోసం ఎంపీపీగా లతా బాలాజీ దంపతులు చేస్తున్న కృషి మరిచిపోలేనిదని అన్నారు. అదేవిధంగా సర్పంచ్‌గా ధనుంజయవర్మ సేవలను కొనియాడారు.

బ్రహ్మరథం పట్టిన నగరవాసులు

ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి కార్యకర్తలు, నాయకులు బ్రహ్మరథం పట్టారు. గజమాలతో ఘనంగా స్వాగతించారు. దీంతో కార్వేటినగరం వీధులు జనసంద్రంగా మారి జాతర సంబరాలను సంతరించుకుంది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ మండల కన్వీనర్ ధనుంజయ వర్మ, కేశవరెడ్డి, బండి జగదీష్‌రెడ్డి, ధనుంజయ రెడ్డి, పట్నం ప్రభాకర్‌రెడ్డి, శేషాద్రి, శివప్రకాష్ మొదలియార్, గోపి, మోహనమ్మ, సుగుణ, సుమతి, గిరిజ తదితరులు పాల్గొన్నారు.





కార్యకర్తలతో కలిసి స్టెప్పులు వేస్తున్న ఎంపీపీ లతబాలాజీ, పార్టీలో చేరిన యువతతో కృపాలక్ష్మి

మారేపల్లెలో టీడీపీకి భారీ షాక్

వెదురుకుప్పం: ''మీ అక్కగా.. మీ చెల్లిగా మీలో ఒకరిఆగ ఎల్లవేళలా తోడుగా ఉంటూ మీ కష్టాల్లో పాలుపంచుకుంటా'' అని ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. గురువారం రాత్రి మండలంలోని మారేపల్లె, మారేపల్లె ఎస్సీ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ కష్టం వచ్చినా ముందుండి ఆదుకుంటామన్నారు. పేదల తలరాతలు, పేదల భవిష్యత్ మారాలంటే మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవాలన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎంపీగా రెడ్డెప్ప, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లను కోరారు.

టీడీపీకి భారీ షాక్..

మారేపల్లె ఎస్సీ కాలనీలో టీడీపీ కూటమికి భారీ షాక్ తగిలింది. పూటకో పార్టీని మార్చే వారిని టీడీపీలో చేర్చుకోవడంతో యువత టీడీపీ, జనసేనను వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామంలో సుమారు 75 మందికి పైగా ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి సమక్షంలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా మారేపల్లె గ్రామంలో 40 మంది పార్టీలో చేరి తామంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ముఖ్యమంత్రిగా సీఎంను చేసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర కార్యదర్శి ధనుంజయరెడ్డి, వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలార్ ప్రకాష్, ఎంపీటీసీ తోకల మురళీరెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, శేఖర్ రెడ్డి, పురంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం మళ్లీ తెచ్చుకుందాం



ఎన్నికల ప్రచారం చేస్తున్న హరికృష్ణ

శ్రీరంగరాజపురం: సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకుని సంక్షేమ రాజ్యం తెచ్చుకుందాం అని మాజీమంత్రి కుతూహలమ్మ తనయుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మండలంలో 49కొత్తపల్లిమిట్ట, బోడిదేవరపల్లి, మర్రిపల్లి, 48 బసివిరెడ్డిపల్లి, కోట్లార్లపల్లి గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఐదేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికీ వెళ్లి వివరించారు. పేదవారు ఆత్మగౌరవంతో జీవించాలంటే జగనన్నను, నియోజకవర్గ ఎమ్మెల్యేగా కృపాలక్ష్మిని, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం మహిళలు, వృద్ధులు జగనన్న పాటలకు ఉత్సాహంగా డ్యాన్స్‌లు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డిల్లయ్య, నియోజకవర్గ కాపు సంఘ అధ్యక్షుడు విజయబాబు, నాయకులు డీఎస్ బాబు, దొరస్వామి, శ్యామ్, గోవిందరెడ్డి, శేషు, రమేష్, వినాయక తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆదరించండి.. మరింత సంక్షేమం అందిస్తా

- నగరిని ఎంతో అభివృద్ధి చేశా
- కుమారుడు, కుమార్తెతో కలిసి మంత్రి రోజా ప్రచారం



కుమారుడు కౌశిక్, కుమార్తె అన్షుమాలికతో కలిసి ప్రచారం చేస్తున్న మంత్రి రోజా

పుత్తూరు: ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని మంత్రి, నగరి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్కే రోజా కుమారుడు కౌశిక్, కుమార్తె అన్షుమాలికతో కలిపి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం పుత్తూరు రూరల్ మండలం కృష్ణసముద్రం, కేబీఆర్‌పురం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి చెందిన కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో మంత్రి రోజాకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందించిన ముఖ్యమంత్రి దేశంలో మొత్తం మీద ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని తెలిపారు. తెలుగుదేశం నేత చంద్రబాబు కుటిల రాజకీయాలకు కాలం చెల్లిందన్న విషయం 2019 ఎన్నికల్లోనే రుజువైందన్నారు. చంద్రబాబు తను సీఎంగా ఉన్న 14 ఏళ్లలో ఒక్క మంచి సంక్షేమ పథకాన్ని చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. ఆచరణకు సాధ్యం కాని టీడీపీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నేటి ఎన్నికలు పేదలకు, పెట్టుబడిదారులకు మధ్య పోరుగా అభివర్ణించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయఢంకా మోగించడం, జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని తేల్చి చెప్పారు. తాను గత ఐదేళ్లుగా అందించిన సేవలను గుర్తించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగరి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.